# పనిమనిషి-2

మాధవరావు, మాలతి దాంపత్య వల్లరిలో పూసిన ఒకే ఒక పుష్పం మల్లిక. ఇంకా పిల్లలు వద్దని వాళ్లు నిశ్చయించుకున్నారేమో (దేశ భక్తులయిన వారికి అలాంటి సద్బుద్ధి కలగడంలో ఆశ్చర్యమేమీ లేదు) లేక అన్ని విధాలా ప్రయత్నాలు చేసినా గూడా ఆమెకు గర్భధారణం కాలేకపోయిందేమో, కాని వాస్తవం ఏమిటంటే మరో ప్రసవం ఆ ఇంట్లో జరగలేదు. ఆమెకు ఒక గర్భస్రావం కూడా కాలేదు. అందువల్ల ఆ ఏకైక సంతానాన్నే వాళ్లు అమ్మాయిగాను, అబ్బాయిగాను చూసుకున్నారు. అదెలా అంటే, మల్లిక శిశువుగా వుండేటప్పుడు ఆబిడ్డ అమ్మాయో అబ్బాయో అని బయటివాళ్లకు తెలిసేది కాదు. కారణం ఏమిటంటే, ఎక్కువ రోజులు తమ బిడ్డకు అబ్బాయి మాదిరే వస్త్రధారణ చేయించేవారు. అమ్మాయి స్కూలుకు వెళ్లడం ప్రారంభం కావడంతో అమ్మాయిల యూనిఫాం వేసుకుంటుంది కాని, సాయంత్రం ఆడుకుందుకు వెళ్లేట ప్పుడు నిక్కరు, బనియను వేసుకుంటుంది. పార్టీలకు వెళ్లేటప్పుడు జీన్స్, షర్టు వేసుకుంటుంది. ఆ విధంగా మల్లికున్న ద్విరూపాలకు ఎప్పుడు, ఎలాంటి లోపం కలగలేదు. పది, పన్నెండు సంవత్సరాలు వయసు వచ్చేసరికి ఆమె టెన్నిస్ నేర్చుకొని ఆ క్రీడలో ఒక ఛాంపియన్ అయింది. అంటే కేవలం తన స్కూలులో వున్న అబ్బాయిలు - అమ్మాయిల మధ్యలో ఆమె ఛాంపియన్ కావడం కాదు, జిల్లా స్థాయిలో ఆమె జూనియర్ ఛాంపియన్ అయింది. కాలేజికి పోవడంతో ఆమె స్థిర వేషం జీన్స్, షర్ట్ అయింది. ఎప్పుడో ఒకసారి, ఆమె అందానికి వన్నె తెచ్చే సల్వార్ కమీజ్ కూడా వేసుకొనేది. ఇంజనీరింగ్ చదువుకునే రోజుల్లో ఏదైనా ఒక దినం ఆమె చీర కట్టుకుంటే, అబ్బాయిలు మాత్రమే కాదు చాలామటుకు అమ్మాయిలుకూడా ఆమెవే రెప్పవేయకుండా చూస్తుండిపోయేవారు. కారణమేమిటంటే, దాదాపు అయిదున్నర అడుగులు ఎత్తున్న ఆమె 'ఫిగర్' ఎవరినైనా సరే మోహింపచేసేది. ఆమె ముఖంలో వున్నకళ, ఆమెరంగు, అంతా కలిసి ఆమెకు ఆ కాలేజీలో ''రత్న మయూరి'' అని ఒక అపర నామధేయం ఇచ్చారంటే, అందులో ఆమెది ఎలాంటి తప్పు లేదు. కారుణ్యా వారధియైన ఆ పరమాత్మ సౌష్టవాన్ని మరియు సౌకుమార్యాన్ని ఆమె రూపానికి, ఆకారానికి ఎంతో ఎక్కువగా ప్రసాదించాడు. ఆమె కాలేజీకి వెళ్లేది ఒక మోపెడ్ లో. చదువులో ఆమె అగ్రగణ్య. ప్రసంగ, ప్రబంధ పోటీలలో ఆమెకు తప్పక మొదటి లేదా రెండవ బహుమతి వచ్చేది. కాని, లలిత కళలలో మాత్రం ఆ అమ్మాయికి అంత దగ్గర సంబంధం ముండేది కాదు. సంగీతానికి సరియైన శరీరం కాదు ఆమెది.

క్రమ శిక్షణకు మరో పేరైన మల్లికను ప్రేమించడానికి ఎంతో మంది కాలేజీ యువకులు అత్యాశతో వున్నారు కాని, ఆ విషయం ఆమె ముందు ఎత్తడానికి వాళ్లలో ఎవరికీ ధైర్యం వుండేది కాదు. సంభాషణలో ఎంతో అభిరుచి కలదియైనా గూడా, ఒక పరిధి దాటి తాను మాట్లాడేది కాదు. ఒకరిని మాట్లాడనిచ్చేది కాదు.

ఇంజనీరింగ్ చదువుతుండగానే ఆమెకు చాలా పెళ్లి సంబంధాలు వచ్చాయి. జాతకాలు కుదరకపోవడం, లేక ఎత్తు, లావు, రంగు, కుటుంబ గౌరవం, అలాంటి విషయాలలో ఆ సంబంధాలు అంగీకారయోగ్యం కాలేదు. ఏమైనా గూడా ఇంజనీరింగ్ చదువు పూర్తి అయ్యే వఱకు వివాహ విషయంలో తొందరపడాల్సిన అవసరం లేదు. కాని, తల్లిదండ్రులు చెప్పినట్లు ప్రవర్తించడమే మల్లిక అలవాటు.

ఇంజనీరింగ్ డిగ్రీని ప్రశస్తమైన రీతిలో ఆమె సంపాదించింది. దానితోపాటు అన్ని విధాలా ఆమెకు తగిన సంబంధం కూడా వరిగెత్తుకు వచ్చింది.

పేరు జయకుమార్, వయస్సు 28 సం.లు, అమెరికాలో ఎమ్.ఎస్. పాస్ అయిన తరువాత ఒక పెద్ద కంపెనీలో ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. ఆకర్షనీయమైన జీతం. చూడటానికైతే భలే అందగాడు. అంటే ఎంటీ రామారావు, హేమమాలినీ, వాళ్ల రూపాలు సంకలనం చేసి, ఆ మొహం నుంచి కూడా సౌకుమార్యాన్ని సాక్షాత్కారింపజేసే విధంగా ఒక వ్యక్తి శరీరానికి శిల్పరూపం ఇస్తే, ఎలా వుంటుందో అలావుంటుంది జయకుమార్ సుందర శరీరం. దాదాపు ఆరడగుల ఎత్తుగల ఆ యువ పురుషుడి రంగు ఎలా వుంటుందంటే... ఆ రంగును చూచి అతనికోసం అమెరికా వాళ్లు - యాంకీలు గూడా, తహతహ లాడతారు - స్ట్రైట్ లైన్ కాంప్లెక్షన్. పురుషత్వ లక్షణాన్ని ప్రకటించే ఒక మధ్యరకం మీసాలు ఆ 'రోమన్' ముక్కు కిందికి వున్నాగూడా, మొత్తం మొహం చూస్తే, అది ఒక అమ్మాయి ముఖంగా వుంటుంది. ఆ ముఖంలో వేరే చాలా మంచి లక్షణాలు వున్నాగూడా గట్టితనమనేది - పోనీండి ఆత్మవిశ్వాసం అనే గుణాన్ని ఒక్కసారి కూడా ప్రతిబింబించదు. కళ్లల్లో, పెదవుల్లో వినయం నిండుగా నిలబడివుంది. ఎవరు చూసినా గూడా "అహ్! ఎంత మంచిగా వున్నాడు" అని అనుకుంటారు.

మాధవరావు భార్యకు, ఆ అబ్బాయితో వివాహ ప్రతిపాదన బాగా నచ్చింది. ఇద్దరి జాతకాలు బాగా కుదిరినాయి. బయకుమార్ తండ్రి ఒక ఉన్నత కుటుంబానికి చెందిన ధనవంతుడైన కాంట్రాక్టరు. తల్లి విద్యావతి, వివేకవతి. అతనికి ఒకే ఒక చెల్లాయి ఉంది. ఆమె ఒక ఐ.ఏ.ఎస్ ఆఫీసరు భార్య.

జయకుమార్ ఒక నెల సెలవు పెట్టి ఇండియాకు వచ్చాడు. పెళ్లి చాలా వైభవంగా జరిగింది. మల్లికకు అమెరికా వెళ్లడానికి ''వీసా'' సంపాదించిన తరవాత అతను, ఆ సుందరితో న్యూయార్కుకు ఎగిరాడు.

కొద్ది రోజుల పరిచయంతో మల్లికకు జయకుమార్‌పై ఏర్పడిన అభిప్రాయం ఒక రకంగా ఆశ్చర్యం మాత్రమే. అమెరికాలో కొంతకాలం చదువుకొని అక్కడే మంచి ఉద్యోగం చేస్తున్న అతను ఇంత పిరికిగా ఎందుకు ప్రవర్తిస్తున్నాడు? నత్తి లేకున్నా గూడా ఏమయినా అడిగినప్పుడు, దానికి జవాబు చెప్పడానికి అతనికున్న తొట్రుపాటు లేక ఇబ్బంది చూస్తే అసలు అతనికి నత్తి ఉందా? అని మల్లిక చాలాసార్లు అనిపించింది. తల్లి దండ్రులను అమితంగా గౌరవించే వ్యక్తి అతను అని మల్లికకు తెలుసుకోవడానికి ఎక్కువ రోజులు పట్టలేదు. కాని, అది భక్తియేనా, గౌరవమేనా, లేక వట్టి భయమేనా అన్న అనుమానం ఆమెకు కలగకపోలేదు. మెల్లమెల్లగా అతన్ని ఒక పూర్తి పురుషుడిగా తయారు చేయాలనే కోరిక ఆమె మనసులో అతి రహస్యంగా పుట్టి పెరగడం మొదలయింది.

సెలవు పూర్తయ్యాక అమెరికా వెళ్లడానికి రోజులు దగ్గరపడుతున్న కొద్దీ, అతనిలో వున్న పరిభ్రమం ఇంకా ఎక్కువ అవుతున్నట్టు ఆమెకు అనిపించింది. ఊరికి వచ్చి - కొద్ది రోజులుంటే బంధు జనాలను వదలి, తిరిగి వెళ్లడంలో ఉన్న మనోవ్యాకులత వల్ల అతనికి అలాంటి పిరికితనం ఎక్కువ అయిందని ఆమె ఊహించింది.

విమానంలో ప్రాయణం చేసేటప్పుడు అతనికి బాగా చెమటలు పడుతున్నాయని ఆమె గమనించింది. ఆమెకు చాలా చలిగా వుండేటప్పుడు ఇతనికి ఎలా చెమటలు పోస్తున్నాయని ఆమెకు ఆశ్చర్యం వేసింది. ''మీకు అసుఖంగా ఏమైనా వుందా?'' అని ఆమె అడిగేటప్పుడు ''ఏమిటో చాలా ఇరుకుగా అనిపిస్తుంది'' అని చెప్పి అతను లేచి కొద్దిగ అటూ ఇటూ పచార్లు చేశాడు. కొద్దిసేపు ఒక వారపత్రిక చదువుతూ కూర్చున్నాడు. తరువాత నిద్రపోతున్నట్టు వెనుకకు అనుకొని పడుకున్నాడు. అతనితో పరిచయం ఇరవై రోజులు మాత్రమే. అతనేమో మితభాషి, చేస్తున్నదేమో విదేశీయానం. ఇవన్నీ తలుచుకున్న ఆమెకు అసలు నిద్రే పట్టలేదు.

విమానాశ్రయం నుంచి ఒక గంటసేపు కారులో ప్రయాణం చేసి జయకుమార్ ఇంటికి చేరుకున్నాడు. బయటనుంచి చూస్తే ఆ ఇల్లు మల్లికకు చాలా నచ్చింది. కారులో బాగా చెమటలు కారుతూ కూర్చున్న జయకుమార్‌కు ఇంటిముందు లగేజి దింపుకొని, టాక్సీ డ్రైవరును పంపించేయటంతో, మలేరియా జ్వరమొచ్చినట్టు మల్లికకు అతను కనబడ్డాడు. కంపిస్తున్న అతని చేతిని పట్టుకొని ''ఏమైంది, ఏమైంది'' అని ఎంతో గాభరాగా అడిగేటప్పుడు ''ఏమీ లేదు'' అని మాత్రం అతను గొణిగినాడు. ఇంతలోపల మల్లిక రూందగ్గర 'డోర్ బెల్' మోగించింది. ఇంకొక నిముషంలో ఆ

తలుపు తెరుచుకుంది. ఒక తెల్ల దొరసాని యువతి బయటకు వచ్చింది. ఎంతో ఉల్లాసంతో జయకుమార్‌ను కౌగలించుకొని ముద్దుల వర్షం కురిపించింది. ''యుహేవ్ బీన్ అవే ఫార్ ఏజస్... ఐ మిస్‌డ్ యు సోమచ్'' అని చెప్పి ఎలాంటి క్రియ లేకుండా, చెమటపట్టి, వణుకుతూ నిలబడ్డ అతన్ని వింతగా చూసి ''వాటీజ్ రాంగ్ విత్‌యూ డార్లింగ్, ఈజ్ ఇట్ డ్యూటు జెట్ లాగ్? డూ యూ వాంట్ ఏ డాక్టర్?'' అని అడిగింది. ''నో, నో, ఐ రిక్వైర్ సమ్ రెస్ట్'' అని అతను మెల్లమెల్లగా గొణిగాడు. మల్లిక వైపు చూసి, చాలా ఆశ్చర్యంతో ఆమె చెప్పింది ''ఏయ్, షి ఈజ్ ఏ డామ్ గుడ్ డామ్ సెల్. డూ యూ గెట్ సచ్ ఎక్సలెంట్ హేండ్స్ ఇన్ ఇండియా? వండర్‌ఫుల్, వండర్‌ఫుల్, బట్ డజ్ షి నో ఇంగ్లీష్?''

దానికేం జవాబు చెప్పకుండా, రెండు సూట్ కేసులు తీసుకొని అతను లోపలికి వెళ్లాడు. మిగిలిన రెండు సూట్‌కేసుల వైపు వేలు చూపించి ''షి అప్పియర్స్ టు బి ఎ వెరీ నైస్ గళ్... కమాన్ ఇన్ - పిక్‌అప్ దోస్ టూ పీసెస్ అండ్ కమాన్ ఇన్'' అని మధురంగా చెప్పి ఆ దొరసాని కూడా లోపలికి వెళ్లింది.

ఏమి అర్థం కాకుండా... జరుగుతున్న సంఘటనలు సినిమానా లేదా స్వప్నమా అని తెలియకుండా రెండు, మూడు నిముషాలు మల్లిక స్తబ్దంగా నిలబడి పోయింది. అప్పుడు దొరసాని మళ్లీ వచ్చి పిలవడంతో రెండు సూట్ కేసులు తీసుకొని నిద్రలో నడుస్తున్నట్టు మల్లిక లోపలికి వెళ్లింది.

సామానుగది మాదిరి ఒక చిన్న గది చూపించి దొరసాని చెప్పింది - ''దిస్ ఈజ్ యువర్ రూమ్''

అప్పటి వరకు ఒక్క మాట కూడా మట్లాడని మల్లిక, కొంచెం ఆశ్చర్యంతో సహనం కోల్పోయినట్టు దొరసానితో అడిగింది ''వాట్ డూయూ మీన్ వైది రూమ్' దిసీజ్ మై హౌజ్''.

దొరసాని పెద్దగా నవ్వింది. ''యు ఆల్‌రైట్. ద హోల్ హౌజ్ ఈజ్ యువర్స్ - యు హావ్ టు ట్రీటిట్. యూజ్ యువర్ హౌస్, బైదిబై యు స్పీక్ గుడ్ ఇంగ్లీష్. ఆర్ యూ ఎన్ ఎడ్యుకేటెడ్ గర్ల్?''

''ఐ యామ్ ఎ కంప్యూటర్ ఇంజనియర్ బై క్వాలిఫికేషన్''

''మై! మై! వెన్ వైడూయూ కమ్ ఆజ్ ఎ డొమెస్టిక్ సర్వెంట్?''

''యూ సెడ్ దట్ ఐయామ్ ఏ డొమెస్టిక్ సర్వెంట్?

''వైల్ గోయింగ్ టు ఇండియా, హి టోల్డ్‌మి దట్, హి వుడ్ బి కమింగ్ బ్యాక్ విత్ ఎ సర్వెంటు మేడ్ ఫ్రమ్ దేర్. ఆర్ టు యు దట్ సర్వెంట్?''

''సర్వెంట్, మై ఫుట్. ఐ యామ్ హిజ్ లాఫుల్లీ వెడెడ్ వైఫ్'

''హీ కెన్ దేర్ బి టూ వైవ్స్ ఫార్ ఒన్ మాన్ ఎట్ ఎ టైమ్?'' కమాన్, లెట్ అజ్ ఆస్క్ దట్ బాస్టర్డ్ యాజ్ టు గాట్ షిహిజ్ డన్?''

వాళ్ళిద్దరూ జయకుమార్ గదిలోకి ప్రచండగాలి లాగా దూసుకు పోయారు. అప్పటి వఱకు తలుపు వెనక నిలబడి ఆ ఆడవాళ్ల సంభాషణ విన్న అతను భయంతో గజగజ వణికి పోతున్నాడు. మంచంపైకి చేరి తల సిందుగా దుప్పటి కప్పుకున్నాడు.

గదిలోపలకి రాగానే దొరసాని అతను కప్పుకున్న దుప్పటిని లాగేసింది. ఒక చిన్న ఎలుక, రెండు పెద్ద పిల్లులను ఒకేసారి చూసినప్పుడు ఎలా వణికిపోతుందో, అలాగే అతను కూడా భయంతో కంపించి పోతున్నాడు.

అమెరికన్ భార్య అడిగే అసభ్యమైన, అసహ్యమైన ప్రశ్నలు, భారతీయ భార్య అడిగే ఊపిరి ఆడని ప్రశ్నలతో, జయకుమార్‌లో ఎడతెగని కంపనం. అది అతని దీనమైన రోదనికి తాళం వేసింది. మల్లికకు అతనిపై భావవికారము, కేవలం జుగుప్స. ఎడుస్తూనే మధ్య మధ్యలో వాళ్ళిద్దరికి తెలిసేటట్టు, తన నిస్సహాయ స్థితి గురించి ఇంగ్లీషులోనే వివరించాడు.

దాని క్లుప్త వివరాలు ఈ విధంగా వున్నాయి.

తన సహోద్యోగియైన జాన్ ఇంటికి అప్పుడప్పుడు పోతుండే జయకుమార్‌కు అతని చెల్లాయి నాన్సీతో పరచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమ బంధానికి దారితీసింది. నాన్సీ అంటే అతనికి ప్రాణం. పెళ్లి గురిం అతను ఎప్పుడూ ఆలోచించ లేదు. కాని, ఆమెకు గర్భం రావడంతో పెళ్లి చేసుకోవడం తప్పలేదు. తన తండ్రి అంటే విపరీతంగా భయపడే అతను ఈ వివాహం అతి రహస్యంగానే వుంచాడు. స్వదేశంలో ఎవ్వరికి కూడా ఈ విషయం తెలియపరచలేదు. తండ్రి వివాహం గురించి ఎప్పుడైనా రాయడంగాని, లేదా ఫోన్‌లో చెప్పడంగాని జరిగితే, ఏదో కారణం చెప్పి అతను తప్పించుకొనేవాడు. నాన్సీ ఒక మంచి అమ్మాయిని ప్రసవించింది. బిడ్డకు ఆరునెలలు అయ్యేటప్పటికి, జయకుమార్ తండ్రి నుంచి ఉత్తరం, ఆ తరువాత వరుసగా ఫోన్‌లో సంప్రదింపులు జరిగినాయి. అతని వివాహం నిశ్చయ మయిందని, ఆ తేదికి కనీసం పది రోజులు ముందుగా అతను స్వదేశం చేరాలని గట్టి నిర్దేశం. ముందుగానే తాను పెళ్లి చేసుకున్నాడని తెలిస్తే తండ్రి తప్పక చంపేస్తాడు. అందుకే ఆ విషయం దాచిపెట్టి వారు నిశ్చయించిన పెళ్లి చేసుకోవడమే తన రక్షణకు సరైన మార్గమనుకొని, స్వదేశానికి బయలుదేరాడు. కాని, తిరిగి వచ్చేటప్పుడు ఒక అమ్మాయి వెంబడివుంటే నాన్సీతో ఏమి చెప్పాలి? అందుకే వచ్చేటప్పుడు ఒక మంచి ఆడ పనిమనిషిని తీసుకు వస్తానని నాన్సీతో ముందుగానే చెప్పి వుంచాడు.

ఆ వివరణ తర్వాత, నాన్సీ అతి కోపంతో చెడుమాటలతో తిట్టి, దానితో పాటు అతనికి బాగా దేహశుద్ధి చేసింది. మల్లిక అయితే పెద్ద షాక్‌లో పడినట్లు వుండిపోయింది. నాన్సీ ఇంక ఏమాత్రం ఆలస్యం చేయకుండా తన సామాన్లన్నీ సర్దుకొని ఇక ఒక్కరోజు కూడా వుండడానికి ఇష్టం లేదని చెప్పి, వెంటనే డైవర్స్ నోటీసు కూడా పంపించబోతున్నానని గట్టిగా చెప్పడం జరిగింది. మల్లికవైపు తిరిగి ''అతనితో వుండడం నీకిష్టమేనా'' అని అడిగింది. లేదు అని ఆమె జవాబు చెప్పేటప్పటికి, ఆమెకు సంతోషమైంది. ''దట్స్ లైక్ ఏ రియల్ గర్ల్'' అని మల్లికను అభినందించింది. తాత్కాలికంగా మల్లిక గూడా ఆమెతో, ఆమె సోదరుడింటికి పోవడమే మంచిదని ఆమె అభిప్రాయం చెప్పింది. ''నాన్సీ, నాన్సీ అని పిలుస్తూ, ఏడుస్తూ ఆమె దయకొఱకు యాచించినా గూడా అదేమి వినడానికి ఆమె సిద్ధ పడలేదు. ఇంకొక గంటలో తన సామాన్లన్నీ కారులో పెట్టి, తన పాపను గూడా ఎత్తుకొని, మల్లికతో సహా ఆమె వెళ్ళిపోయింది. నాన్సీ సమక్షంలో, మల్లికతో మాట్లాడడానికి అతనికి ధైర్యం చాలలేదు. నాన్సీ కాళ్లు పట్టుకొని, పోవద్దు , పోవద్దు అని ఏడుస్తూనే అప్పుడప్పుడు మల్లిక వైపు అతను దయనీయంగా చూశాడు.

నాన్సీ ఇంటిలో మల్లికకు ఎలాంటి ఇబ్బంది కలుగలేదు. మల్లికను, ఒక మంచి స్నేహితురాలిగా నాన్సీ స్వీకరించింది. స్వదేశానికి ఎప్పుడు తిరిగి వెళ్లాలంటే అప్పుడు దానికి తగిన ఏర్పాట్లు చేస్తానని ఆమె వాగ్దానం చేసింది. వెంటనే తిరిగి వెళ్లడం తనకు సిగ్గుగా వుంటుందని, తన ఇంటి వాళ్లకు అది దుఃఖం కలిగిస్తుందని చెప్పేసరికి ''నువ్వు నా చెల్లాయివి ఎంతకాలం కావాలన్నా, నాతో వుండవచ్చు. ఇక్కడేదైనా చదువుకోవాలని వుంటే దానికి కూడా ఎలాంటి ఇబ్బంది వుండదు. లేక వుద్యోగం చేయాలంటే, దానికి కావాల్సిన సహాయం నేను చేస్తాను'' అని మల్లికను దగ్గరకు తీసుకొని, ఆమె ఆశ్వాసవచనాలు పలికింది.

రెండు మూడు రోజులు వరుసగా జయకుమార్ ఆ ఇంటికి వచ్చి, యాచన, రోదన కార్యక్రమాలు సాగించాడు. నాన్సీ అతనితో చాలా క్రూరంగా ప్రవర్తించడని మాత్రం కాదు, మూడో రోజు అతను వచ్చేటప్పటికి ''ఇంక ఈ వైపు రావొద్దు. ఈ ఇంటికి మళ్లీ వస్తే పోలీసులను పిలిపిస్తా'' అని చెప్పి అతన్ని బయటకు నెట్టి, తలుపు గట్టిగా వేసింది.

రెండు రోజుల తర్వాత జయకుమార్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసు నుంచి కబురు రాగానే, వాళ్లిద్దరు అక్కడకు వెళ్లి, అతని శవాన్ని చూడడం జరిగింది. నాన్సీ, ఆమె సోదరుడు కలసి శవ సంస్కార కర్మ చేయించారు. ఎలక్ట్రిక్ క్రిమిటోరియంలో హిందూ ధర్మప్రకారంగా శవదహనమే జరిగింది. చనిపోయిన వారి బంధువుగా అంటే భార్యగా, కొన్ని కాగితాల్లో నాన్సీ సంతకం కూడా పెట్టింది.

కబురు అందగానే జయకుమార్ తండ్రి, మల్లిక తండ్రి ఇద్దరూ న్యూయార్క్ చేరుకున్నారు. అన్ని వివరాలు తెలిసిన తర్వాత, జయకుమార్ తండ్రికి దుఃఖం కలిగింది. తన కొడుకు మృతిపట్ల కాదు, తనకు ఇలాంటి కొడుకు పుట్టినందుకు ఎక్కువ దుఃఖపడ్డాడు. మల్లికను ఆమె తండ్రిని క్షమాపణ కోరాడు. ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వడానికైనా అతను సిద్ధంగా వున్నాని చెప్పాడు. మాధవరావు, తన కూతురిని తిరిగి తీసుకొని వెళ్లడానికి సిద్ధంగానే న్యూయార్క్ వచ్చాడు. కాని, వెంటనే స్వదేశానికి తిరిగి వెళ్లడానికి మల్లిక సిద్ధపడలేదు. తల్లిని, సమాధన పరచడానికి, తండ్రిని వెంటనే వెళ్లి పొమ్మని ఆమె చెప్పింది. కూతురు బలవంత పెట్టడంవల్ల ఆమెను అక్కడే వదలిపెట్టి, అతి దుఃఖంతో అతను జయకుమార్ తండ్రితో పాటు తిరిగి భారతదేశానికి వెళ్లాడు.

తరవాత జరిగిన విషయం ఏమిటంటే -

నాన్సీ అన్నయ్య ద్వారా మల్లికకు ఒక మంచి ఉద్యోగం దొరికింది.

సంతోషంగా రోజులు గడిచిపోతుండగా,

ముప్పై వసంతాలు దాటిన శరత్ చంద్రుడనే ఒక సీనియర్ ఇంజనీర్‌తో మల్లిక ప్రేమలో పడింది. ఇంక ఎక్కువ ఆలస్యం చేయకుండా వాళ్లు వివాహ బంధంతో ఏకమయ్యారు. మాధవరావు, పత్నీ సమేతంగా ఆ పెళ్లికి హాజరై, తరవాత మూడు నెలలపాటు అమెరికా మొత్తం సందర్శించారు.

వాళ్లకు, తమ ఏకైక సంతానమైన మల్లిక ధైర్య, సామర్థ్యాల గురించి, గతంతో అభిమానం వుంది. వర్తమానంలో వర్ధమానమయింది. ''తర్వాత''.